# క్రిస్మస్ వేడుకల్లో మల్లు నందిని



**మధిర, కెరటం న్యూస్**

ఏసుక్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్‌ను పురస్కరించుకుని స్థానిక ఆర్‌సీఎం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో సీఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా 21వ డివిజన్ అధ్యక్షుడు కోటా నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ, గుప్తా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్, సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు షేక్ జహంగీర్, బోల్లెద్దు రాజేంద్ర, ఆదిములం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, యాదాల బెనర్జీ, శ్రీరామ్ చంద్ర, యాగప్ప పాల్గొన్నారు.



## అరుణోదయ నాగన్న పోరు పాటను
# జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరంలో ఈనెల(రేపు)26న భక్త రామదాసు కళాక్షేత్రంలో అరుణోదయ నాగన్న పోరు పాట జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ సంస్కృత ఉద్యమంలో సుదీర్ఘకాలంగా దాదాపు 48 సంవత్సరాలు తన పాట ద్వారా ప్రజల్ని చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలకు అండగా ఉంటూ నిస్వార్థ జీవితాన్ని గడుపుతున్న అరుణోదయ నాగన్న పోరు పాటను సమీక్షించుకుందాం! సన్మానించుకుందాం! అనే కార్యక్రమాన్ని నాగన్న మిత్రులుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజా విప్లవ కవులు లోక కవి అందెశ్రీ, జయరాజు (ప్రకృతి కవి), విమలక్క ( అరుణోదయ), డా "ఖాసిం, ఏనునూరు రవీందర్, జిలకర శ్రీనివాస్, డా సీతారాం, మచ్చ దేవేందర్ (ద్రావిడ బహుజన), దాస్ మరియు అరుణోదయాలతో పాటు ప్రజా కళాకారులు యేచన సాయి చందు, సాకి, వరంగల్ శ్రీనివాస్, ఏపూరి సోమన్న తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విప్లవ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పర్శ కాకి భాస్కర్, అడ్వకేట్ బి. తిరుమలరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు టి. వేణు, వి.వెంకటేశ్వర్లు, పి. వసంతరావు మరియు బానోతు కిషన్ పాల్గొన్నారు.

## నాగన్న పాట
# ప్రజల చేతికి ఆయుధం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అరుణోదయ నాగన్న పాట ప్రజా చేతిలో ఆయుధమని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసిం అన్నారు. స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నాగన్న పోరు పాట సమీక్ష అభినంద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇరుస పాట అనే దానికి పునాది రాగం ఆ రాగం నాగన్న పాట అన్నారు. జీవితంలో ప్రజా ఉద్యమంలో పాటతో జమచనా నాగన్న ధన్యుడని ప్రస్తుతం పరిస్థితుల్లో ఉద్యమాలు బతికిస్తే ప్రజా సమస్య పరిష్కారం అవుతాయని తెలిపారు . లోక కవి అందెశ్రీ మాట్లాడుతూ నాగన్న చైతన్యం నాగన్న పోరాట ప్రతిమ నేటి తరానికి ఆదర్శమని మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా నాగన్న పాటతో మరింత పదును పెట్టారని, నాగన్న బలం పాట అని, ఆయన పాట ఉద్యమాలకు మార్గ దళం అయిందని ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు . అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు విమలక్క మాట్లాడుతూ నాగన్న పాటలు అరుణోదయ ఉద్యమంలో గత 40 వసంతాలు గడిచిపోయిందని, నేటి ఆ పాటలు ఆచరణీయం అని అన్నారు. కవి రచయిత డాక్టర్ సీతారాం, తిరుమల, జీవన్ మాట్లాడుతూ చరిత్రలో ఉద్యమాలకు ఆయన పాటలు ఒక ముద్రగంగ నిలిచిపోతుందన్నారు. ప్రకృతికవి జయరాజు, అంబటి నాగన్న, ద్రావిడ బహుజన సమాజ్ వ్యవస్థాపద్యక్షులు డా జిలకర శ్రీనివాస్, సాంస్కృతిక సామూహిక రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్, కవి గాయకులు వరంగల్ శ్రీనివాస్, యశ్ పాల్, సృజన, సాకి, యోచన, ఏపూరి సోమన్న, టి వెంకన్న, చుక్క రామనరసయ్య, గోరటి రమేష్, సాంబరాజు యాదగిరి మీరితో పాటు కాకి భాస్కర్, తాళ్లూరి వేణు, అడ్వకేట్ తిరుమల్, వి.వెంకటేశ్వర్లు, వసంతరావు పాల్గొన్నారు. ఆయనను ఘనంగా శాలవాలతో సత్కరించారు.





